పెద్ద కథ

# కథా కమామీషూ

**శ్రీసుభా**

గత సంచిక తరువాయి

"థాంక్స్ సార్... మీరు చెప్పింది నిజమే... కానీ ఇది ఈ నేల, ఈ తెలుగు నేల చేసుకున్న పాపం అనుకుంటాను. మనలో ఐక్యతా, అనైక్యతా, రెండూ కూడా విడదీయరానంత సూక్ష్మంగా మిళితమయిపోయి వుంటాయి... ఏం చేస్తాం..." అన్నాను.

"నిజమే... ఏది ఏమైనా అంతా సవ్యంగా, గొప్పగా జరగాలని దేవుణ్ణి ప్రార్థిద్దాం..."

నేను ఇంటిముహం పట్టాను. ఆనందరావుగారు ఇంటిలోకి వెళ్ళారు.

xxx

తెలుగు కథా వికాసం కోసం పనిచేస్తూన్న ఆనందరావుగారికీ, నాకూ అద్భుతమైన కథలు దొరుకుతున్నాయి. ఒక్కొక్క కథ చదివి దాన్ని మా పరిధిలో తూకం వేసి చూస్తూంటే వెంటనే మా దగ్గర వున్న పడికట్టురాళ్లు ఎందుకూ సరిపోవేమోనని అనుమానం కల్గేది. బాధ్యతాయుతమైన పదవులు తాత్కాలికంగా చేపట్టిన మూలంగానో లేకపోతే ఆయా కథలకు జోహారులర్పిస్తూ ఉత్తరాలు వ్రాసిపడేసేవాళ్ళమే. కానీ ఆశ్చర్యం ఏమిటంటే మాకు ఇరవై ఐదు ఏళ్ళలో వచ్చిన వేలాది కథల్లో గొప్ప కథలు వంద దాటే కన్పించాయి. దేన్ని కాదనడం? ఏ కథని కాదని వెనక్కి నెట్టడం... ఇదో తంతు అయితే – మరొకటి గట్టిగా పైకి చెప్పలేనిది – అలాగని మనసులో దాచుకోలేనిదీను!!

వారం రోజులుగా నాకు ఎడతెరిపి లేకుండా కాకపోయినా తరుచు ఫోన్లు రావడం మొదలు పెట్టాయి. ఫోన్ చేసిన వాళ్ళలో కొందరు తెలిసినవాళ్ళు, మరికొందరు ఆగంతకులు... అందరి ఆతృతా ఒకటే, అది ఏ కథ – ఎవరి కథలు వడపోతలో నిగ్గుతేలాయన్నది తెల్సుకోవాలని!! అంతటితో అయితే సరిపోయేది. .. కానీ ఆ ఫోన్‌కాల్స్‌లో వేడికోళ్లు, విన్నపాలు ఆఖరికి హెచ్చరికలు కూడా రావడం మొదలుపెట్టాయి. ఆశ్చర్యపోయిన నేను ఒక్కొక్కసారి ఆవేశపడ్డాను... మరోసారి లోలోపలే బాధపడ్డాను. నా ఈ అవస్థలు గమనించిందేమో, మా ఆవిడ రాజేశ్వరి ఓ రోజు అంది –

"ఏమిటండీ ఇది... మీరు ఇద్దరు ఆడపిల్లల పెళ్ళిళ్ళు అవలీలగా చేశారు. బాధ్యత కలిగిన ఉద్యోగాన్ని నేర్పుతో వెళ్ళదీస్తున్నారు. అలాంటిది, గొప్పవి అయిన పది ఇరవై తెలుగు కథలు తీసి పక్కన పెట్టలేరా?" అంది.

"చేతికి దొరికినవన్నీ మణిపూసలే అయినప్పుడు – ఈ అవస్థ తప్పదేమో..."

"కాదు. అదే నిజమయితే, ఆ ఆనందం మీ కళ్లల్లో కనబడాలే". అంది, అనుమానంగా.



నేను రాజేశ్వరితో 'ఏం లేదులే' అనేసి, నాలుగు ఫైళ్లు బేగ్‌లో పెట్టుకుని ఆనందరావుగారింటికి బయలుదేరాను. నేను వెళ్ళేసరికి ఆయన వాలుకుర్చీలో పడుకుని పైన తిరిగే ఫ్యాన్‌ని చూస్తున్నారు. ఆయన టేబిల్ మీద పది ఇరవై పెద్ద సైజు పుస్తకాలు ఇంగ్లీషువీ, తెలుగువీ వున్నాయి. వోల్టేర్, చాసర్, మపాసా, చెకోవ్ మొదలయినవాళ్ల కథా సంకలనాలు. కథల గురించి మాథ్యూస్ హథారిన్, తెలుగులో హనుమచ్ఛాస్త్రి, శ్రీపాద కథల గురించి పరిశోధనలు చేసిన వ్యాసాలు... ఎన్నో కన్పించాయి.

"మన యజ్ఞం కోసం ఇన్ని పుస్తకాల సహకారం తీసుకుంటున్నాం.. అయినా"

"మంత్రసానితనానికి ఒప్పుకున్నాకా తప్పతుందా... అయినా నువ్వెంత వరకూ వచ్చావ్"

"నేను గట్టెక్కాను... మీరు?"

"నా పని ఇంకా మిగిలే వుంది... నా కన్నా నువ్వే నయం..."

"అదేం కాదు. మీరు నా పాలిట మపాసా లాంటివారు – మీరు చెప్పిన దారిలోనే నేను పోయింది"

"అలానా" అని ఆగి, తిరిగి ఆలోచిస్తూ "అయితే నువ్వు ఆంధ్రా చెకోవ్ అన్నమాట..." అన్నారు, నవ్వేస్తూ.

"అమ్మో... అంత పెద్ద పోలికా, నాకు వణుకు పుడుతోంది, సార్" అనేశాను. ఆనందరావుగారు నవ్వేశారు. నేను పూర్తిచేసిన కథా యజ్ఞం గురించి చెప్పాను... నేను ఎన్నిక చేసిన కథలూ, వాటి తూలూకు విశ్లేషణలూ వారి చేతికి అందించాను.

"రేపు మన మిత్రులిద్దరూ వస్తున్నారు. వాళ్లు కూడా తమ పన్లు పూర్తిచేశారుట. మనం నలుగురం కలిసి, ఫైనల్‌గా అన్నీ మరోసారి చెక్ చేసుకుని ఎల్లుండి వీటిని అడంగి చేర్చేద్దాం... సరేనా. .." అని తిరిగి నా మొహంలోకి చూసి –

"ఇంతకీ పని పూర్తి అయిన తర్వాత, మీకేం అన్పిస్తోంది వెంకట్రావుగారూ" అని అడిగారు...

"ఏ పని తలపెట్టినా అవరోధాలు తప్పవనిపిస్తుంది. అలాగే అందర్నీ సంతృప్తిపరచలేం .. దానికి తోడు నిందలు భరించాలి... మౌనంగా అన్నిటికి తల ఒగ్గాలి..."

ఆనందరావుగారు నవ్వేశారు... "అనుభవం అయితే వచ్చిందిగా..."

"గురువుగారు ఏమంటారో వినాలని వుంది, ఈ విషయంలో..."

"ఈ పని మొదలుపెట్టినప్పటి నుంచీ, ఈ బాధ్యత ఎందుకు పట్టానా అన్పించింది. ఒక్కొక్కసారి 'ఈ పని నా వల్ల కాదు.. మరొక వ్యక్తిని ఈ కార్యానికి నియమించుకోండ'ని ప్రభుత్వానికి విన్నవించుకోవాలనీ అన్పించింది... మీకు తెలుసా

ఈ కార్యం చేపట్టినప్పటి నుంచి – నేను దేశం నలుమూలల నుంచీ రెండు వందల ఉత్తరాలు అందుకున్నాను. వాటిలో రికమెండేషన్స్ వున్నాయి. హెచ్చరికలు, సలహాలు వున్నాయి. ఆఖరికి ఆకాశరామన్న ఉత్తరాలూ వచ్చాయి... ఏం చెప్పను!"

అలా ఆనందరావుగారు ఎన్నో కబుర్లు చెప్పారు. విజయవాడలోనూ, అనంతపురంలోనూ పనిచేస్తున్న మిత్రుల చిలిపి చిలిపి అనుభవాలూ, ఇబ్బందులూ చెప్పారు. ఇంతలో ఫోన్ మోగింది. ఆనంద

రావుగారు ఫోనెత్తి 'నమస్కారం, ఆనందరావుని మాట్లాడుతున్నాను' అన్నారు. రెండు మూడు నిముషాలు అవతలి నుంచి మాటలు వినిపిస్తూనే వున్నాయి... ఈయన వుండుండి, 'సారీ, సారీ' అంటున్నారు. మరో నిముషం తర్వాత ఆనంద రావుగారి మొహంలో కోపం, కొంచెం చిరాకు, మరికొంచెం ఆవేశం మెట్టుమెట్టుగా చోటుచేసు కుంటున్నాయి... ఆ మిశ్రమావస్థలోనే ఆయన ఫోన్‌లో, ' నా పనిలో మరొకరు వేలు పెట్టడం నా కిష్టం వుండదండీ... ఆఖరికి మీ మంత్రి గారయినా సరే... అవును... ఏ పేర్లనీ మీరు నాకు రికమెండేషన్ చేయద్దు... సారీ" అనేసి ఫోన్ పెట్టేశారు...

ఆనందరావుగారూ నేనూ మొహామొహాలు చూసుకున్నాం... ఆయన నా వైపు చూసి, "మామూలే... షరా మామూలే" నవ్వేశారు... నేను ఏం మాట్లాడలేదు... ఇంతలో లోపలి నుంచి చల్లని పానీయాలు వచ్చాయి. అది తాగిన తర్వాత నేను కొంచెం చల్లబడ్డాను... ఆనందరావుగారూ అదే అవస్థలో వున్నారని నా కనిపించి "వెళ్ళొస్తాను, సార్ రేపు కలుస్తాను" అన్నాను.

xxx

ప్రభుత్వం తలపెట్టిన 'సాహితీ సమారాధన - తెలుగు కథావికాసం' వేడుకలకు ముహూర్తం నిశ్చయమైంది... అదీ నెల రోజుల్లో రాజధానిలో రవీంద్ర భారతిలో జరుగుతుంది. పేపర్లు ఆ వార్తని ప్రముఖంగా ప్రచురించాయి. అయితే - ఓ రోజున, పాతికేళ్ళుగా రాజ్యం చేస్తూన్న పాలక పార్టీలో చీలికలు విభేదాలు తలెత్తాయి. ఒకర్ని ఒకరు నిందించుకోవడం, ఆ పైన ఒక్కొక్క మంత్రీ రాజీనామాకు తప్ప రాజీకి దూరంగా జరగడం, మధ్యలో ఎం.ఎల్.ఎ.ల తిరుగుబాట్లు... ఆఖరిగా వేరు కుంపట్లు... అలా అలా సాగి, కథ రసకందాయనంలో పడి - మరో పది రోజుల నాటికి ప్రభుత్వం రాజీనామా... అన్నీ జరిగిపోయాయి. వెంటనే కొత్త మొహాలు పద వులు అలంకరించుకుని రాజ్యాధికారం చేపట్టాయి. ప్రజలు ఇటువంటి హఠాత్ పరిణామాలు చూడ్డా నికి బాగా అలవాటుపడిపోయిన మూలంగా, మామూలుగానే తమ తమ అంతరాత్మలకు తమకు తోచిన విధంగా నచ్చచెప్పుకున్నారు.

అయితే కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం జరిగి, శాఖల విభజనలు చేసి, వాటికి మంత్రులను నియ మించిన వారానికి - పేపర్లో సాంస్కృతిక శాఖ ఓ పత్రికా ప్రకటన విడుదల చేసింది... అందులో సారాంశం... - "గత ప్రభుత్వం కొత్త ఉగాదికి తల పెట్టిన 'సాహితీ సమారాధన, తదితర వేడు కలను కారణాంతరాల వల్ల వాయిదా వేయవల్సి వస్తోంది... కానీ కళారంగం పట్ల, నూతన

తమ రచనా వ్యాసంగం గురించి సుత్తి కొడుతూ "నా అనుభవంలోకి వచ్చిన విషయాలను తప్ప ఉత్తుత్తి ఊహాగానాలకి నా రచనల్లో చోటుండదు. అందుకే నా రచనలు అంత నేచురల్‌గా వుంటాయ్... గర్వంగా అన్నాడు ఓ రచయిత తన స్నేహితుడితో"

అలాగా! ఐతే ఈసారి ఆత్మహత్య అనే నవల రాయండి కసిగా అన్నాడు స్నేహి తుడు. —కాట్రగడ్డ వెంకట్రావు.

ప్రభుత్వానికి ఏ విధమైన చిన్నచూపు లేదు... మన ముఖ్యమంత్రిగారు, మన సంస్కృతి అంటేనూ, మన భాష అంటేనూ ప్రేమాభిమానాలు చూపించే

ఆ వార్త చదువుతూంటే మొదట నాకు మనసు దేవినట్టయింది ... నెత్తి మీద రాళ్ళ వర్షం పడ్డట్టూ అనిపించింది... ఏం చేయాలో అర్థం కాలేదు... ఎలాగో తేరుకుని ఆనందరావుగారికి ఫోన్ చేశాను... ఆయన, తమూ పేపరు చూశా నన్నారు... ఆ పైన "ఇలాంటివి మామూలే, పోనివ్వు" అన్నారు.

"అంతేనా సార్..." అన్నాను.

ఆనందరావుగారు అటునుంచి నవ్వుతూ, "చూడు కవి మిత్రమా, "కథకరత్నమా ఇంతవ రకూ మనం వేలాది తెలుగు కథలు చదివి - వాటిని విశ్లేషించి నిగ్గుని బయటకు తీయగల్గాం... అలాగే రేపు ప్రభుత్వం నియమించిన ఏ రిటైర్డ్ జడ్జో, ఐ.ఎ.ఎస్. ఆఫీసరో మనల్ని విశ్లేషించడం మొదలు పెడతాడు.. చూద్దాం... అదో కథ అవుతుంది... మీరు బాధపడొద్దు..." అన్నారు.

నేను చిన్నగా నవ్వగల్గాను - ఇటు నుంచి, అంతే!

ఆనందరావుగారు మాత్రం ఫోన్‌లో చెప్తున్నారు... "మరో మాట - వ్యక్తి తన మానసిక స్థితిని దాటి అవ్యక్తానందం పొందుతూన్నప్పుడు - తను, పరా అనే భేదం మర్చిపోతాడుట. తరుచు ఇది చాలా మందికి అనుభవంలోకి వస్తూనే వుంటుంది... ఓ గొప్ప కావ్యం, మరో గొప్ప కథ చదువుతూ వుంటే మనం అనే స్పృహ, చదివేది ఓ రచన అనే సంగతీ గుర్తుకురాదు... అంటే అప్పుడు మనం అద్వైత స్థితిలోకి వెళ్ళిపోతామన్న మాట... తిరిగి మనం మామూలు స్థాయికి చేరుకుని, ఒట్టి ఆలోచనల్ని మాత్రమే ఆధారం చేసుకుని చూస్తే మనం వేరనీ - చదివిన రచన వేరనీ తెలుస్తుంది, బహుశా దీన్ని ద్వైత స్థితి అని అనవచ్చు...

మనం చేసేది మనం చేశాం... ప్రభుత్వం చేయాలనుకున్నది అది చేస్తుంది. నిజాన్నుంచీ నిలబడ్డ చోటు నుంచీ అటూ ఇటూ జరిగి పిల్లిమొగ్గలు వేయవల్సిన అవసరం మనకు లేదు. ఎందుకంటే మనం కథకులం కాబట్టి, కొద్దిగా కవులం కాబట్టి మనం ఎల్లప్పుడూ అద్వైతులంగానే బ్రతుకుదాం... సరేనా..."

ఆనందరావుగారి మాటలు నా చెవుల్లో 'మా తెలుగు తల్లికి' పాటలా, పాటలోని చరణాల్లా మారుమోగుతూనే వున్నాయి!!

వ్యక్తి... సాహితీ పిపాసి అయితే వెనకటి ప్రభుత్వం ఈ ఉత్సవాల గురించి ఓ కమిటీని నియమించింది. ఆ కమిటీ సమర్పించిన ఫైనల్ చేసిన విధానంలో చాలా అవకతవకల్ని మేం గమనిరచాం... పండితులను, సంగీత నృత్య కళాకారుల ఎంపిక, లోపభూయిష్టంగా వుంది... ఎందరో ప్రజ్ఞావంతుల్ని కావాలని వెలివేసిన చందం అందులో కనిపించింది. .. అలాగే తెలుగు కతల సెలక్షన్ విషయంలో మాకు ఎన్నో ఫిర్యాదులు అందుతున్నాయి. మాకు వేరే గత్యంతరం లేక ఆనందరావుగారి అధ్యక్షతన వేసిన కమిటీని రద్దు చేయడమే కాకుండా దాని పని పాటల వెనక జరిగిన అవకతవకల్ని వెలుగులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఓ ఎంక్వయిరీ కమిటీని నియమి స్తున్నాం..." ◆

